APTEL/26/A4269

అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ గురువారం 29 అక్టోబర్ 2026 సంపుటి: 01 సంచిక :152 పేజీలు : 04 వెల: 2-00/-

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా..



ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ

పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు

నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్

నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, మిగతా..2లో

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు.. కీలక శాఖలకు కొత్త అధికారులు



కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించిన ప్రభుత్వం

పంచాయతీరాజ్ శాఖకు నవీన్ మిట్టల్

జీహెచ్ఎంసీ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. కీలక శాఖలకు నూతన అధికారులను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పలువురు అధికారులకు కొత్త పోస్టింగులు కేటాయిస్తూ పరిపాలనలో మార్పులు చేపట్టింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్‌ను పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌కు బాధ్యతలు అప్పగించారు. మిగతా..2లో

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

అధికారులకు పవన్ ఆదేశం



- అర్నబ్ తుపాను సహాయక చర్యలపై జిల్లాల కలెక్టర్లతో పవన్ కళ్యాణ్ సమీక్ష
- సహాయ చర్యలు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు
- విద్యుత్, రహదారులను వెంటనే పునరుద్ధరించాలని సూచన
- కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని నష్టంపై ప్రత్యేకంగా ఆరా తీసిన పవన్ కల్యాణ్
- గంటకు 140 కి.మీ. వేగంతో గాలులు.. పలు జిల్లాల్లో భారీగా ఆస్తి, పంట నష్టం


వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి..

రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం

స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యంగా పనిచేయాలని చంద్రబాబు పిలుపు

- 45 వేల మంది నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- రెబల్స్‌గా పోటీ చేస్తే సహించేది లేదు, అది కూటమి ధర్మానికి విరుద్ధం
- సీట్లు రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ
- 'గొడ్డలి పార్టీ' కుట్రలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచన
- డబుల్ ఇంజిన్ సర్కారును ట్రిపుల్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యం

అమరావతి : రాష్ట్రంలో వైసీపీ ఓటు బ్యాంకు ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయిందని, రాష్ట్రం బాగుపడాలంటే ఆ ఓటు బ్యాంకు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసమే ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది ముఖ్య నేతలు, కార్యకర్తలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ఓటు బ్యాంకు పతనం రాష్ట్ర ప్రగతికి సూచికగా మారాలని ఆకాంక్షించారు. గొడ్డలి పార్టీ చతికిల పడిందని, ఆ పార్టీ అధినేత ఒక తీవ్రవాదిలా "హిట్ అండ్ రన్" తరహా రాజకీయాలు చేస్తున్నారని, బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆయన


2లో

ధ్యాసంతా ప్రజల సంక్షేమంపై కాకుండా, ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ఉందని విమర్శించారు. గొడ్డలి పార్టీ గతంలో చేసిన అరాచకాలు, అకృత్యాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు.

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..

ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన



- అర్నబ్ తుపాను ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు
- రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన
- కోస్తాంధ్ర, యానాంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో బలమైన గాలులు
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావంతో మిగతా..2లో

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు.. ట్రంప్ వ్యాఖ్యలు



★రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈరోజు (బుధవారం) ప్రకటించారు.

ఢిల్లీ: రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈరోజు (బుధవారం) ప్రకటించారు. ఈ చర్చల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఉద్యోగులకు డీఏ, డీఆర్ పెంపు..

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



- ప్రధాని మోదీ నేతృత్వంలో (బుధవారం) కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది.
- ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవి..

ఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలో (బుధవారం) కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా..2లో

ఉద్యోగులకు డీఏ, డీఆర్ పెంపు..

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- ప్రధాని మోదీ నేతృత్వంలో (బుధవారం) కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది.
- ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవి..



ఢిల్లీ: ప్రధాని మోదీ నేతృత్వంలో (బుధవారం) కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఇందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేబినెట్ శుభవార్త చెప్పింది. డీఏ, డీఆర్ పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీంతో 60 శాతం నుంచి 63 శాతానికి డీఏ, డీఆర్ పెరగనున్నాయి. ఈ పెంపు 2026 జూలై 1 నుంచి వర్తించనుందని కేబినెట్ తెలిపింది. 6వ వేతన సంఘం పరిధిలోని వారికి డీఏ/డీఆర్ 262 శాతం నుంచి 269 శాతానికి పెంచుతున్నట్టు వివరించింది. 5వ వేతన సంఘం పరిధిలోని వారికి 483 శాతం నుంచి 497 శాతానికి పెంచినట్టు చెప్పింది. ఈ నిర్ణయంతో 48 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. మరోవైపు కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.10,016 కోట్ల అదనపు భారం పడనుంది.

కంటైనర్ తయారీ రంగానికి ప్రోత్సాహం

దేశీయ కంటైనర్ తయారీ పరిశ్రమ బలోపేతమయ్యే దిశగా కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఈ రంగం అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక పథకాన్ని రూపొందించింది. వచ్చే 13 ఏళ్ల పాటు మిగతా..2లో

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి



★ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

★ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలని సూచించారు.

హైదరాబాద్, అక్టోబరు 28 : ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలని సూచించారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన జలసిరి వీడియోను మంత్రి సీతక్క ఈరోజు (బుధవారం) ఆవిష్కరించారు. అలాగే, గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రీఅపాయింట్ అయిన దాన కిషోర్‌ను అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,516 గ్రామ పంచాయతీల్లో

నీటి నాణ్యతపై ఎక్కడా రాజీ పడవద్దు

ట్రీటెడ్ వాటర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు.
- ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని ఆదేశించారు.



హైదరాబాద్: హైదరాబాద్ క్యూర్ పరిధిలో తాగు నీటి సమస్య రాకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భవన నిర్మాణాలకు, మొక్కలు, గార్డెనింగ్ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని సీఎం ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. శుద్ధి చేసిన నీటినే వాడాలి హైదరాబాద్ కోర్ అర్బన్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్యూర్ ఏరియాలో మంచినీటి సరఫరా, ఎస్టీపీల నిర్మాణం, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్ లో రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని, క్యూర్ ఏరియాలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు, ఎస్టీపీలు వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. సెక్రటేరియట్‌తోపాటు సీఎంవో, అవుటర్ రింగ్, మైట్రో రైల్, ఇతర శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణ, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చూడాలని సీఎం సూచించారు. పబ్లిక్ పార్క్ లు, రోడ్ల శుభ్రతకు కూడా ట్రీటెడ్ వాటరే వాడాలన్నారు. భవన నిర్మాణంలో శుద్ధి చేసిన నీటినే వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రెడ్కో ఉన్నతాధికారులను ఆదేశించారు.

ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి

ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని మిగతా..2లో

తెలంగాణలో 'ఏఐ సాక్షమ్'

కార్యక్రమం ప్రారంభం



★'ఏఐ సాక్షమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క

★రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలన్న డిప్యూటీ సీఎం

★ప్రజల డేటా భద్రతకే అత్యధిక ప్రాధాన్యమని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత.. ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన

ఆంధ్రప్రదేశ్ లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

నీటి నాణ్యతపై ఎక్కడా రాజీ పడవద్దు ట్రీటెడ్ వాటర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దన్నారు. ప్రతి శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి, నిరంతరం పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ కేంద్రాల పనితీరును హైడ్రా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ట్రీటెడ్ వాటర్ కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీల నిర్వహణ, ట్రీటెడ్ వాటర్ వినియోగానికి సంబంధించి నవంబర్ 1 నుంచి ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 26 ఎస్టీపీల్లో ట్రీటెడ్ వాటర్ ను గ్రీన్ ట్యాంకర్స్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు రేవంత్ రెడ్డికి తెలిపారు. వినియోగదారుల నుంచి కేవలం రవాణా రుసుం మాత్రమే వసూలు చేస్తున్నామని, నీళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, నవీన్ నికోలస్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, జితేష్ వి.పాటిల్, రవి, ముకుందరెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు.. కీలక శాఖలకు కొత్త అధికారులు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలను నవీన్ మిట్టల్‌కు కేటాయించారు. ఇక రెవెన్యూ (దేవాదాయ) శాఖకు శైలజ రామయ్యర్‌ను, క్రీడలు మరియు వారసత్వ శాఖకు ఎ. వాణి ప్రసాద్‌ను బదిలీ చేశారు. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. రవాణా శాఖ కార్యదర్శిగా కె. ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ముషారఫ్ అలీ ఫరూఖీ నియమితులయ్యారు. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలను సర్ఫరాజ్ అహ్మద్‌కు కేటాయించారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాధ్యతలను శ్రుతి ఓఝాకు అప్పగించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ సంగీత సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించనున్నారు. టీజీఎస్పీడీసీఎల్, టీజీరెడ్కో బాధ్యతలను జితేష్ వి. పాటిల్‌కు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణలో 'ఏఐ సాక్షమ్' కార్యక్రమం ప్రారంభం

'ఏఐ సాక్షమ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, పింఛనుదారులు వంటి వారు పదేపదే ఆఫీసుల చుట్టూ తిరిగే దుస్థితికి చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా అనే విశ్లేషణ, విద్యుత్ డిమాండ్ అంచనా వంటి పనులకు ఏఐ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. అదే సమయంలో ఏఐ వినియోగంలో పలు జాగ్రత్తలు తప్పనిసరి అని భట్టి నొక్కిచెప్పారు. ఏఐ అందించిన సమాచారాన్ని అధికారులు కచ్చితంగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. చిన్నస్థాయి ప్రయోగాలు విజయవంతమైన తర్వాతే ఏఐ వ్యవస్థలను విస్తరించాలని, ఏవైనా లోపాలు జరిగితే బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రజలకు అందే వేగవంతమైన, పారదర్శక సేవలే ఏఐ విజయానికి గీటురాయి అవుతాయని ఆయన పేర్కొన్నారు.

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా..

ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

ఉద్యోగులకు డీఏ, డీఆర్ పెంపు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఈ కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం అమలు కానుంది. ఇందులో భాగంగా కంటైనర్ తయారీ సంస్థలకు రుణాలపై వడ్డీ రాయితీలు, తయారీ యూనిట్లకు భూమి లీజులో రాయితీలు కేంద్రం ఇవ్వనుంది. అలాగే తయారీ సంస్థలకు నిర్వహణ వ్యయాల కింద ఆర్థిక సహాయమూ అందించనుంది. దేశీయ తయారీ యూనిట్లలో స్థానిక ఉత్పత్తుల వినియోగం పెంపునకు చర్యలూ తీసుకోనుంది.

క్రీడా వస్తువుల తయారీకి ఊతం

భారతదేశాన్ని ప్రపంచ స్థాయి క్రీడా వస్తువుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కేంద్రం కీలక అడుగు వేయనుంది. ఇందుకోసం ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ తయారీ పథకానికి రూ.1,856 కోట్ల నిధులు కేటాయించింది. దేశంలో 300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నాలుగు క్రీడా వస్తువుల తయారీ జోన్లు ఏర్పాటు చేయనుంది. అర్హత కలిగిన ప్రధాన పెట్టుబడిదారులకు 20 శాతం మూలధన వ్యయ ప్రోత్సాహకం అందించాలని కేంద్రం భావిస్తోంది. రూ.10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే తయారీదారులకు 15 శాతం వరకు ప్రోత్సాహకాలు అందించేందుకూ సిద్ధమైంది. అర్హత కలిగిన స్పోర్ట్స్ స్టార్టప్‌లకు రూ.20 లక్షల వరకు గ్రాంట్లు ఇవ్వనుంది.

గ్రామ పంచాయతీల బలోపేతానికి కొత్త పథకం

కేబినెట్ సమావేశ సందర్భంగా ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు ఆమోదం లభించింది. ఐదేళ్లలో రూ.7,395 కోట్ల వ్యయంతో దీన్ని అమలు చేయాలని కేంద్రం సంకల్పించింది. తద్వారా దేశవ్యాప్తంగా 2.78 లక్షలకు పైగా గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తోంది. ఈ పథకంతో 32 లక్షల మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రత్యక్ష ప్రయోజనం ఉండనుంది. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యమిచ్చేలా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అతి త్వరలో శాంతి చర్చలు.. ట్రంప్ వ్యాఖ్యలు

ఈ రెండు దేశాల మధ్య 5 సంవత్సరాలుగా సాగుతున్న యుద్ధానికి ఎండ్ కార్డ్ వేయడానికి ట్రంప్ ప్రభుత్వం నిరంతరంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ చర్చల ద్వారా పురోగతి సాధిస్తామని అమెరికా అధ్యక్షుడు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా నవంబర్‌లో ఉక్రెయిన్, రష్యా, అమెరికాల మధ్య త్రైపాక్షిక శాంతి చర్చలు ప్రారంభమవుతాయని జెలెన్స్కీ గత ఆదివారం వెల్లడించారు. యుద్ధాన్ని ముగించి శాంతిని నెలకొల్పడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2022లో మొదలైన రష్యా-ఉక్రెయిన్ వార్ వేలాదిమందిని బలి తీసుకుంది. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ 24 గంటల్లో ఈ యుద్ధాన్ని ముగిస్తానని హామీ ఇచ్చారు. అయితే ఈ మాట ఇచ్చి సంవత్సర కాలం గడిచినా యుద్ధం ఆగలేదు. మరోవైపు అతి త్వరలో జరిగే శాంతి చర్చలు ఫలిస్తాయని అమెరికా అధ్యక్షుడు నొక్కిచెబుతున్నారు.

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి.. రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం

మొదటి పేజి తరువాయి

స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి ఏకంగా 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, న్యాయస్థానం కూడా వారి కుట్రలను తిరస్కరించిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు "సుపరిపాలన" అనే నినాదాన్ని విశ్వసించి ఎన్డీఏ కూటమికి చరిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కేవలం 28 నెలల కాలంలోనే తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించడం, పేదలకు ఇళ్ల పట్టాలు, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యత అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. మూడు పార్టీలు ఉన్నప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సహజమని, అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని అధిగమించాలని సూచించారు. పార్టీ అధినేతలు చర్చించి ఖరారు చేసిన అభ్యర్థుల విజయానికే అందరూ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఎవరైనా రెబల్స్‌గా, స్వతంత్రులుగా పోటీలో నిలవడం కూటమి ధర్మానికి పూర్తిగా విరుద్ధమని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. టికెట్లు ఆశించి భంగపడిన వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్నబ్ తుపాను రూపంలో రాష్ట్రం ఒక విపత్తును ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలిపారు. ఒకవైపు తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తూనే, మరోవైపు పార్టీ వ్యవహారాలకు, ఎన్నికల వ్యూహాలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉందని, ఇప్పుడు స్థానిక సంస్థలను కూడా గెలుచుకుని



"ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు.. ఇలా అన్నీ కైవసం చేసుకుని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అత్యంత చురుగ్గా పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపును ఖరారు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి: అధికారులకు పవన్ ఆదేశం

మొదటి పేజి తరువాయి

అమరావతి : అర్నబ్ తీవ్ర తుపాను తీరం దాటిన నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తుపాను తీరం దాటిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది పరిసరాలు, కాకినాడ జిల్లా తీర ప్రాంతాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో దెబ్బతిన్న రహదారి, కూలిపోయిన ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి.



సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలి. తుపాను ప్రభావం తగ్గాక పంట నష్టం అంచనాలను అత్యంత పారదర్శకంగా నమోదు చేయాలి. చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి" అని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

గంటకు 140 కి.మీ. వేగంతో గాలుల బీభత్సం

ఈ సమీక్ష సందర్భంగా, అధికారులు తుపాను పరిస్థితిని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. యానాంకు దక్షిణంగా అర్ధరాత్రి 1:20 గంటలకు ప్రారంభమైన తీరం దాటే ప్రక్రియ ఉదయం వరకు కొనసాగిందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకాయని పేర్కొన్నారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ గాలుల విధ్వంసం అధికంగా ఉందని అధికారులు నివేదించారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక ప్రాంతాల్లో రాకపోకలు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయని వివరించారు. గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలిపారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 93 రహదారులు దెబ్బతినగా, 736 చెట్లు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో రోడ్లపై కూలిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులు తక్షణమే ప్రారంభించామని కలెక్టర్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నారని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తరువాయి



ఉపాధి పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. మిగిలిన 244 గ్రామ పంచాయతీల్లో వెంటనే పనులు ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబరు 27వ తేదీన ఉపాధి పనులకు 3,97,788 మంది కూలీలు హాజరు కావడం రికార్డు అని తెలిపారు. ఇంకా కూలీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు.

పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి..

ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని మంత్రి సీతక్క సూచించారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులను చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సర్పంచులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్‌నినోను ఎదుర్కోవాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను మొబిలైజ్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పించేందుకు బడ్జెట్ ఉందని వెల్లడించారు. ఆ బడ్జెట్ ద్వారా మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వెనుకబడ్డ సర్పంచులు కార్యదర్శులు మండల అధికారుల మీద చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కూలీలకు పనులు కల్పించాలి..

గ్రామాల అభివృద్ధి పనులులో నమోదు అవుతున్నాయని మంత్రి సీతక్క వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో కోటి 12 లక్షల రికార్డులను నమోదు చేశామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన సమగ్ర వివరాలు అందులో పొందుపరిచామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ పీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూలీలకు పనులు కల్పించాలి, చెక్ డ్యామ్‌లను నిర్మించాలని సూచించారు. అక్కడి భౌగోళిక జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పనులను కల్పించాలని ఆదేశించారు. వలసలను నివారించే లక్ష్యంగా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రజలకు.. ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కోగలమనే భరోసా కల్పించాలని అన్నారు. ఉక్కు మహిళా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీన గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభిస్తామని.. అప్పటిలోగా ఆయా పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

ఉద్యోగులకు డీఏ, డీఆర్ పెంపు.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేబినెట్ శుభవార్త చెప్పింది. డీఏ, డీఆర్ పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీంతో 60 శాతం నుంచి 63 శాతానికి డీఏ, డీఆర్ పెరగనున్నాయి. ఈ పెంపు 2026 జూలై 1 నుంచి వర్తించనుందని కేబినెట్ తెలిపింది. 6వ వేతన సంఘం పరిధిలోని వారికి డీఏ/డీఆర్ 262 శాతం నుంచి 269 శాతానికి పెంచుతున్నట్లు వివరించింది. 5వ వేతన సంఘం పరిధిలోని వారికి 483 శాతం నుంచి 497 శాతానికి పెంచినట్టు చెప్పింది. ఈ నిర్ణయంతో 48 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. మరోవైపు కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.10,016 కోట్ల అదనపు భారం పడనుంది.

కంటైనర్ తయారీ రంగానికి ప్రోత్సాహం

దేశీయ కంటైనర్ తయారీ పరిశ్రమ బలోపేతమయ్యే దిశగా కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. ఈ రంగం అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక పథకాన్ని రూపొందించింది. వచ్చే 13



ఏళ్ల పాటు ఈ కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం అమలు కానుంది. ఇందులో భాగంగా కంటైనర్ తయారీ సంస్థలకు రుణాలపై వడ్డీ రాయితీలు, తయారీ యూనిట్లకు భూమి లీజులో రాయితీలు కేంద్రం ఇవ్వనుంది. అలాగే తయారీ సంస్థలకు నిర్వహణ వ్యయాల కింద ఆర్థిక సహాయమూ అందించనుంది. దేశీయ తయారీ యూనిట్లలో స్థానిక ఉత్పత్తుల వినియోగం పెంపునకు చర్యలూ తీసుకోనుంది.

క్రీడా వస్తువుల తయారీకి ఊతం

భారతదేశాన్ని ప్రపంచ స్థాయి క్రీడా వస్తువుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కేంద్రం కీలక అడుగు వేయనుంది. ఇందుకోసం ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ తయారీ పథకానికి రూ.1,856 కోట్ల నిధులు కేటాయించింది. దేశంలో 300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నాలుగు క్రీడా వస్తువుల తయారీ జోన్లు ఏర్పాటు చేయనుంది. అర్హత కలిగిన ప్రధాన పెట్టుబడిదారులకు 20 శాతం మూలధన వ్యయ ప్రోత్సాహకం అందించాలని కేంద్రం భావిస్తోంది. రూ.10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే తయారీదారులకు 15 శాతం వరకు ప్రోత్సాహకాలు అందించేందుకూ సిద్ధమైంది. అర్హత కలిగిన స్పోర్ట్స్ స్టార్టప్‌లకు రూ.20 లక్షల వరకు గ్రాంట్లు ఇవ్వనుంది.

గ్రామ పంచాయతీల బలోపేతానికి కొత్త పథకం

కేబినెట్ సమావేశ సందర్భంగా ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు ఆమోదం లభించింది. ఐదేళ్లలో రూ.7,395 కోట్ల వ్యయంతో దీన్ని అమలు చేయాలని కేంద్రం సంకల్పించింది. తద్వారా దేశవ్యాప్తంగా 2.78 లక్షలకు పైగా గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తోంది. ఈ పథకంతో 32 లక్షల మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రత్యక్ష ప్రయోజనం ఉండనుంది. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యమిచ్చేలా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

ఒడిశా, తమిళనాడులో అర్నబ్ బీభత్సం: సురక్షిత ప్రాంతాలకు లక్ష మంది- విమానాలు, రైళ్లు రద్దు

అర్నబ్ తుపాను చెన్నై, ఒడిశాపై ప్రభావం చూపించింది. ఒడిశాలో వంతెన కూలి గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. లక్ష మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను బీభత్సం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒడిశా, తమిళనాడులో జనజీవనాన్ని ప్రభావితం చేసింది. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిశాయి. ఒడిశాలో చెట్లు కూలి రహదారులు మూసుకుపోగా, కొన్ని ప్రాంతాల్లో వంతెన కూలడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, 73 మంది మహిళలకు సురక్షితంగా ప్రసవాలు జరిగాయి. మరోవైపు చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేయగా, రైళ్ల రాకపోకలపై ఆంక్షలు విధించారు.

గజపతిలో 30 చోట్ల రహదారులు మూసివేత

తుపాను ప్రభావంతో ఒడిశాలోని గజపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పెద్దపెద్ద చెట్లు నేలకూలడంతో రహదారులపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నదులు, వాగుల్లో నీటిమట్టాలు పెరుగుతున్నాయి. ఆర్.ఉదయగిరి బ్లాక్‌లోని కైరథెప్ వాగులో నీటిమట్టం పెరగడంతో కానకట-పురుణపాణి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో సుమారు 30 ప్రాంతాల్లో చెట్లు కూలి రహదారులు మూసుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో దాదాపు 25 ప్రాంతాల్లో అగ్నిమాపక సిబ్బంది చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మోహన ప్రాంతంలోని గుండరీగుడా వంతెన కూలిపోవడంతో నదికి అవతలి వైపున ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

234 మంది గర్భిణుల తరలింపు



యంత్రాంగం అప్రమత్తమైంది. రానున్న 15 రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాల్లోని మాతృగృహాలు, ఆస్పత్రులకు తరలించారు. ఒక్కరోజులోనే 73 మంది మహిళలకు ప్రసవాలు జరిగాయని, తల్లులు, శిశువులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని ముటుకుణి గ్రామం నుంచి సుమారు 46 నుంచి 48 మందిని జయపంగ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆశ్రయ కేంద్రానికి తరలించారు. వరద ముప్పు పెరిగితే గుణుపూర్ ప్రాంతంలోని మరికొన్ని గ్రామాల ప్రజలను కూడా ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. సహాయక చర్యల కోసం మూడు ఓడ్రాఫ్ బృందాలు, ఒక ఎన్‌డీఆర్ఎఫ్ బృందం, 11 అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో రహదారులను శుభ్రం చేసేందుకు జేసీబీ యంత్రాలను అందుబాటులో ఉంచారు.

లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు

తుపాను ప్రభావం దక్షిణ ఒడిశాలోని గజపతి, గంజాం, రాయగడ, కోరాపుట్, నబరంగ్‌పూర్, మల్కాన్‌గిరి జిల్లాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేశ్ పూజారి వెల్లడించారు. గంజాం, గజపతి, రాయగడ, నబరంగ్‌పూర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

చెన్నైలో పలు రైళ్లు, విమానాలు రద్దు

ఇక తుపాను ప్రభావంతో చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేశారు. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి నగరాల నుంచి చెన్నైకి వచ్చే ఆరు విమానాలతో పాటు చెన్నై నుంచి ఆయా నగరాలకు వెళ్లాల్సిన మరో ఆరు విమానాలను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తుపాను కారణంగా పలు రైళ్లను కూడా రద్దు చేయడంతో పాటు మరికొన్ని మార్గాల్లో మార్పులు చేశారు. భువనేశ్వర్-జగదల్‌పూర్ హీరాఖండ్ ఎక్స్‌ప్రెస్‌ను రాయగడ వరకు పరిమితం చేయడంతో పాటు తిరుగు ప్రయాణంలోనూ మార్పులు చేశారు.


చెన్నై తీరంలో అలజడి

తుపాను ప్రభావంతో చెన్నైలోని ఎన్నోర్, పట్టినపాక్కం, బెసెంట్ నగర్ తీర ప్రాంతాల్లో సముద్ర అలలు ఎగసిపడ్డాయి. ఎన్నోర్‌లో ఐదు అడుగులకు పైగా ఎత్తులో వచ్చిన అలలు తీర రక్షణ గోడలను దాటి రహదారులపైకి దూసుకొచ్చాయి. ఎన్నోర్ ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాలు అలల తాకిడికి కదిలిపోయాయి. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ సిబ్బంది రాత్రంతా ఇసుక, రాళ్లను తొలగించి రహదారులను శుభ్రం చేశారు. నీటిని మోటార్ల సాయంతో బయటకు పంపించారు. ఉదయానికి పరిస్థితి మెరుగుపడటంతో రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. తీర ప్రాంతంలో భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా అలల ఉధృతిని తగ్గించే రక్షణ నిర్మాణాలు చేపట్టాలని

అనంత సూర్య
తెలుగువార

ఏకగ్రీవాలు సాధించిన ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందనలు

అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య : రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం ఏకగ్రీవ విజయాల పరంపర కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు సా-్థయిలో ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వివిధ మండలాల ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల స-ునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎంపీటీసీలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రామగిరి మండలం కుంటిమద్ది ఎంపీటీసీ మజ్జిగ సుకన్య, ఆత్మకూరు మండలం ముట్టాల ఎంపీటీసీ



గీతారాణి, సింగంపల్లి ఎంపీటీసీ గోవింద్ నాయక్ లు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు.

కార్యకర్తల ఏకగ్రీవంగా ఎన్నికైన మజ్జిగ సుకన్య, గీతారాణి, మరియు గోవింద్ నాయక్‌లను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 24కు పైగా ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పారదర్శక పాలన అందించే విధంగా చూడాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

6జడ్పీటీసీలు, అన్ని ఎంపీటీసీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తాం

అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య : రాప్తాడు నియోజకవర్గంలో 6జడ్పీటీసీలు, అన్ని ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం నుంచి ఆమె స్థానిక ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక నీలకంఠేశ్వర స్వామి, పార్వతి అమ్మవారు, షిరిడి సాయి నాథుని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థులతో కలిసి ప్రచారం మొదలు పెట్టారు. రాప్తాడు మండల జడ్పీటీసీ అభ్యర్థి గుండ్లమడుగు జయలక్ష్మి, రాప్తాడు ఎంపీటీసీ అభ్యర్థి తలారి శివయ్యలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. సాయంత్రం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని చియ్యేడు, పూలకుంట, ఇటుకలపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి మాధవి, చియ్యేడు ఎంపీటీసీ అభ్యర్థి రాజప్పగారి నల్లమ్మ, పూలకుంట ఎంపీటీసీ అభ్యర్థి ఎం.గోవింద్,

ఇటుకలపల్లి ఎంపీటీసీ అభ్యర్థి శశికళ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే సునీతకు ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 24ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని.. ఇది మా విజయానికి తొలి అడుగు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాప్తాడులో రూ. 5 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. పండమేరు వంకపై బ్రిడ్జి, పార్కు, ప్రసన్నాయపల్లి నుంచి రాప్తాడు బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు. ఇటీవల దెబ్బతిన్న రోడ్డుకు కోటి రూపాయలు మంజూరు చేసి పనులు చేస్తున్నామని వివరించారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అందించామని, అందుకే ప్రజలు తాము వెళ్లిన ప్రతిచోటా బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. చెప్పాం – చేస్తున్నాం అంటూ



చియ్యేడు, పూలకుంట ఇటుకలపల్లి గ్రామాలలో కూడా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పూలకుంట గ్రామంలో ఆర్టీసీ బస్సులోకి వెళ్లి ప్రయాణిస్తున్న ప్రయాణికులను కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని 6జడ్పీటీసీ స్థానాల్లో 5 స్థానాలను మహిళలకే కేటాయించామని, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు, మహిళలకు 50 శాతం వరకు స్థానాలు ఇచ్చి సామాజిక న్యాయం పాటించామన్నారు. కచ్చితంగా ప్రజలంతా టీడీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు..

యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'రోబోటిక్ న్యూరోసర్జరీ'

అనంతపురం, అక్టోబర్ 28 అనంత న్యూస్ : సంక్లిష్టమైన మెదడు సంబంధిత సమస్యలు, బ్రెయిన్ ట్యూమర్లకు అత్యంత కచ్చితత్వంతో సురక్షితమైన శస్త్రచికిత్సలు అందించేలా సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్స్ రోబోటిక్ న్యూరోసర్జరీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. బుధవారం స్థానిక మానినేనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అయ్యాదురై న్యూరో సర్జరీ, డాక్టర్ విశ్వనాథ్ ఎస్ బైర్ న్యూరో అనేస్తిసియన్ యశోద హాస్పిటల్స్ ఈ రోబోటిక్ వైద్యాన్ని విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలోనే మూడవది అయిన 'రోసా' రోబోటిక్ సర్జికల్ అసిస్టెంట్ బ్రెయిన్ రోబోట్ తమ ఆసుపత్రిలో అందుబా టులో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. శస్త్రచికిత్స సమయంలో ఈ రోబోట్ ఒక హాస్పిటల్స్ జీపీఎస్ వలే



న్యూరోసర్జన్కు నిరంతరం సూచనలు ఇస్తూ, అత్యంత లోతైన ప్రాంతాల్లో ఉన్న కణితులను సహితం కీ-హోల్ పద్ధతి ద్వారా సురక్షితంగా తొలగించడానికి దోహదప డుతుందని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికతతో సురక్షిత వైద్యం. ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్, ఇంట్రా ఆపరేటివ్ మానిటరింగ్, న్యూరోనావిగేషన్, హై ఎండ్ మైక్రోస్కోప్, ఎండోస్కోప్ వంటి ఆధునిక సౌకర్యాలకు తోడు అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం కలవడంతో సంక్లిష్టమైన ఆపరేషన్లలోనూ మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ముక్కు ద్వారా లేదా కీ-హోల్ విధానంతో బ్రెయిన్ ట్యూమర్లు, స్కల్ బేస్ వ్యాధులకు చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా 'యశోద సెంటర్ ఫర్ న్యూరో ఎండోస్కోపీ' శ్రేష్ఠమైన సేవలు అందిస్తోందని వివరించారు. పిట్యూటరీ అడినోమా, క్రానియో ఫారింగియోమా, స్కల్ బేస్ మెనింగియోమా, కాండ్రోసార్కోమా, సిఎఫ్సి రైనోరియా, స్కల్ బేస్ ఆస్టియోమైలైటిస్ వంటి సంక్లిష్ట సమస్యలకు ఇక్కడ సంపూర్ణ పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే ట్రైజెమినల్ న్యూరాల్జియా, హెమీ ఫేషియల్ వాసోస్పాజం వంటి సమస్యలకు చేసే 'ఎండోస్కోపిక్ మైక్రోవాస్కులర్ డీకంప్రెషన' చికిత్స తమ కేంద్ర ప్రత్యేకతలలో ఒకటని ప్రతి నిధులు తెలియ చేశారు. సమావేశంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ బి.సుదర్శన్ రెడ్డి, సూరి, రాజేష్ ఖన్నా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో తాగునీటి వృథా.. పట్టించుకునే నాథుడే లేరా?

జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలోని వాటర్ ట్యాంకుల నుంచి రాత్రివేళల్లో నీటి వృథా!

యాడికి అనంత సూర్య ప్రతినిధి అక్టోబర్ 28 : యాడికి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకుల నుంచి నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ట్యాంకుల నుంచి నీటిని వదిలేస్తుండటంతో విలువైన తాగునీరు వృథా అవుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజలకు తాగునీటిని అందించాల్సిన వాటర్ ట్యాంకుల వద్దే నీరు వృథా అవుతుండటంపై విమర్శలు వ్యక్తవ-ుమవుతున్నాయి. నీటి వృథాను అరికట్టాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత-్తుతున్నాయి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నీటి వృథాకు కారణాలను గుర్తించి, సమస్యను



పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళల్లో నీటిని ఎందుకు వదులుతున్నారు? దీనిపై అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రశ్న ఒక్కటే.. విలువైన తాగునీరు వృథా అవుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు?

గమనిక: రాత్రివేళల్లో నీటిని వదులుతున్నారనే విషయాన్ని స్థానికుల సమాచారం ఆధారంగా పేర్కొన్నాం. వార్త ప్రచురించే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవడం మంచిది.

ఓబులదేవరచెరువు మండలంలో వైసీపీ విస్తృత ప్రచారం

గ్రామాల్లో పర్యటించిన జెడ్పీటీసీ అభ్యర్థి రాజు నాయుడు, ఎంపీటీసీ అభ్యర్థులు

ఓబులదేవరచెరువు అనంత సూర్య: శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలంలో వైఎస్సా-ర్సీపీ నాయకులు, కార్యకర్తలు జెడ్పీటీసీ అభ్యర్థి మద్దే రాజు నాయుడు, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.సున్నంపల్లి, తంగేడుగుంట, మామిళ్లకుంట్లపల్లి, కొండకమర్ల, డబురువారిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేశారు.వైఎస్సా-ర్సీపీ తిరిగి అధికారంలోకి వస్తే రైతులకు రు-ణమాఫీ, మహిళల రుణాల మాఫీతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తామని తెలిపారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి, జెడ్పీటీసీ అభ్యర్థి రాజు నాయుడు, దామోదర్ రెడ్డి, రెడ్డిపల్లి ఆనందరెడ్డి, రామసుబ్బారెడ్డి, రఫీ,



హరినాథ్ రెడ్డి, గొల్లపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు రెడ్డి ఎన్నికల ప్రచారం..



సోమందేపల్లి,అనంత సూర్య: మండలంలోని పందిపర్తి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు.గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను జడ్పీటీసీ జయంతిలను గెలిపించాలని ఓటర్లను అడిగారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాను, మాజీ ఎంపీటీసీ మూర్తి, గంగాధర్ పందిపర్తి మరియు మంచేపల్లి బ్రాహ్మణపల్లి,హుస్సేన్ పురం గ్రామ కూటమి నాయకులు మరియు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

జడ్పీటీసీ ఎంపీపీ అభ్యర్థులు ఇంటింటా ప్రచారం



సోమందేపల్లి,అనంత రైటర్: సోమందేపల్లి మేజర్ పంచాయతీ నల్లగొండ్రాయిపల్లి, గీతనగర్ సాయినగర్ లలో జడ్పిటిసి అభ్యర్థి (రామక్క) నాగభూషణ్ రెడ్డి,ఎంపీపీ అభ్యర్థి జీ శ్రీనివాసులు, ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో నాయకులు కంబాలప్ప, కిష్టప్ప,అమర్నాథ్,శివ ప్రసాద్,ఒబామా తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీయాడికి ఒకటి ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయుచున్న మాయకుంట్ల నారాయణస్వామి ప్రచారం ప్రారంభించారు



యాడికి అనంత సూర్య ప్రతినిధి అక్టోబర్(28) : తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులుగా ఎన్నికలలోపోటీచేసిన1 ఎంపీటీసీ స్థానానికి మాయకుంట్ల నారాయణస్వామి తరపున. అలాగే ఆరవ ఎంపిటిసి స్థానానికి మార్ల మధురాజు తరపున ఇంటింటి ప్రచారంలో భాగంగాఓజ్ఞ్ఞ. వీజ్ఞ్ఞ స్థానాలకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రుద్రమ నాయుడు. ఐ టి డి పి కన్వీనర్ దామినేని నరసింహ చౌదరి . బీసీ సెల్ కన్వీనర్ తీరం పురం నీలకంఠ. బీసీ సెల్ ఉ పాధ్యక్షుడు తె ల్లాకుల వెంకటేష్. చాంద్ బాషా ఆజీపీరా ఫిరోజ్. చందు బొట్టు శేఖర్ రహంతుల్లా తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టో

ఇదే - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనంత సంకల్ప పత్రం





అనంతపురం న్యూస్ : స్వచ్ఛ అనంతపురం, సుందర అనంతపురం, స్వర్ణ అనంతపురం అంటూ అనంత నగర సమగ్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి తన అనంత సంకల్ప పత్రాన్ని (ఎన్నికల మేనిఫెస్టో) విడుదల చేసింది.

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న మేమే ఈ హామీలను నమ్మి తీరాల్సిందే అన్నట్టుగా అమలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు స్పష్టంగా మాట ఇచ్చారు. అనంతపురం నగరాన్ని ఆహ్లాద వాతావరణంతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

సంకల్ప పత్రంలోని ముఖ్య హామీలు:

1. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు
2. ఆధునిక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ
3. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా అనంతసాగర్
4. నగర పార్కుల సుందరీకరణ
5. డంపింగ్ యార్డ్ రహిత అనంతపురం
6. మహాప్రస్థానం – గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు
7. ఇంటింటికి పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్
8. నడిమివంక, మరువంక ముంపు నివారణ చర్యలు
9. స్వచ్ఛమైన, పచ్చని, సురక్షితమైన అనంతపురం
10. ఎలక్ట్రికల్ ఛార్జింగ్ స్టేషన్లు
11. నగరంలోని ప్రముఖ కూడళ్లలో పబ్లిక్, పింక్ టాయిలెట్లు
12. అనంతపురం నగరాభివృద్ధి కమిటీ
13. స్కిల్ డెవలప్మెంట్, డిజిటల్ లైబ్రరీలు, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా విశాలమైన రోడ్లు

సంకల్ప పత్రంలో లేని మరెన్నో సంక్షేమ ఫలాలను కూడా తీసుకొస్తామని ఓటర్లకు వివరిస్తున్నారు.

ఎన్డీఏ అభ్యర్థుల ప్రచారం చూసి చూపరులు సైతం ఓటు వేయాలనిపించేలా ప్రచారం ముమ్మరంగా సాగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి డివిజన్లో పర్యటిస్తూ కార్పొరేటర్ అభ్యర్థులకు సైకిల్, గ్లాసు గుర్తులకు, కూటమి మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు కమలం గుర్తుకు ఓటు వేయాలని ముకుళిత హస్తాలతో విన్నవించుకుంటున్నారు.

కూటమి నేతల్లో ఓటమి భయం

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని గెలవాలన్న కుయుక్తులు
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్, ఎస్పీలదే
- రెండున్నరేళ్లుగా అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలతో విసుగెత్తిన ప్రజలు
- ఏ డివిజన్‌కు వెళ్లినా వైఎస్ఆర్‌సీపీకి అపూర్వ ఆదరణ
- రెండున్నరేళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ పనులు ఎందుకు పూర్తి చేయలేదు?
- మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- అనంతపురంలో ఎమ్మెల్యే అరాచకాలపై ఏనాడైనా స్పందించారా?
- ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచింది వైఎస్ఆర్‌సీపీనే
- ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి 44, 42, 40, 41డివిజన్లలో ప్రచారం
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి







అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య :

అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచినా రెండున్నరేళ్లలోనే ప్రజాప్రతినిధుల చేసిన అరాచకాలను ప్రజలు గుర్తించారని తెలిపారు. బుధవారం నగరంలోని 44, 42, 40, 41 డివిజన్లలో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు నిహార్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, లీలావతి, హేమావతి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనా వైఫల్యాలను వివరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దీన్ని గ్రహించే అలజడి సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. అనంతపురం నగర పాలక సంస్థ మేయర్‌తో పాటు 62 డివిజన్లకు నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుందని, ఈ క్రమంలో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో కూటమి నేతలు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో రెండున్నరేళ్లుగా దోపిడీ రాజ్యం కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షంగా తాము పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. నగరంలో అధికార పార్టీ నేతలు కబ్జాలకు తెగబడుతుంటే ప్రజలకు అండగా నిలబడ్డామని తెలిపారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు భక్షకులుగా మారిపోయారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వ్యతిరేకంగా వస్తుందని గ్రహించి వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుంటున్నారని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు.. 2024 నుంచి ఇప్పటి వరకు కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమే అధికారంలో ఉందని.. ఈ సమయంలో వాళ్లు ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలవాలని మంత్రి సత్యకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు రాలేదని.. పోలింగ్ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఏ అధికారి అయినా కూటమి నేతలకు కీలుబొమ్మలుగా మారితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఒక పార్టీకి అనుకూలంగా ఉంటామనే రీతిలో వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటిస్తున్న హామీలు, వాగ్దానాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. వైసీపీని గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కేంద్రంతో తనకున్న పరిచయాలతో అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి విస్తరణ పనులను రూ.300 కోట్లతో శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అందుకు అవసరమైన స్థలాలు సేకరించి నిర్మాణాలు కూడా చేపట్టామని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆస్పత్రి విస్తరణ పనులు నిలిచిపోయాయో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇవ్వాలన్నారు. ఈ పనులను అతీగతీలేకుండా వదిలేసి ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. రెండున్నరేళ్లుగా అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు చేస్తుంటే ప్రజలకు ఎందుకు అండగా ఉండలేకపోయారని ప్రశ్నించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మరోసారి మోసపోతే అనంతపురం నగరం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుందని తెలిపారు. నగర అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అనంతపురం ఎవరి జాగీరు కాదు

వైసీపీ అభ్యర్థి రమేష్ గౌడ్




సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయడం కూటమి ప్రభుత్వానికి కొత్తేమీ కాదని వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ విమర్శించారు. ఓట్లు వేయకపోతే అభివృద్ధి చేయబోమంటూ ఓటర్లను బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీకి రావాల్సిన నిధుల వాటాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిందేనన్నారు. నేషనల్ హార్టికల్చర్ హబ్‌కు అనంతపురం నగరంతో సంబంధమేంటని ప్రశ్నిస్తూ.. 62 డివిజన్లు ఎక్కడున్నాయో కూటమి నేతలకే తెలియడం లేదని ఎద్దేవా చేశారు. అనంతపురం నగరం ఎవరి జాగీరు కాదని స్పష్టం చేశారు.

బీజేపీలో చేరిన జిట్టా రామ్మోహన్ యాదవ్

బీసీల అభ్యున్నతి, ప్రజాసేవే లక్ష్యంగా బీజేపీలో చేరిక

అనంతపురం, అక్టోబర్ 28

అనంత సూర్య :



అనంతపురం జిల్లాకు చెందిన జిట్టా రామ్మోహన్ యాదవ్ నిన్న భారతీయ జనతా పార్టీలో చేరారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందింటి శ్రీనివాసులు, బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనుకుంట్ల రాజేష్, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు మారేష్‌ల ఆధ్వర్యంలో ఆయన బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా జిట్టా రామ్మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమం, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, పార్టీ నాయకత్వం అప్పగించే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ వర్గాల అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి, యువతకు అండగా నిలవడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకత్వం, నాయకుల మార్గదర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తానని రామ్మోహన్ యాదవ్ స్పష్టం చేశారు.

46వ డివిజన్ రూపురేఖలు మారుస్తా

ప్రచారంలో టీడీపీ అభ్యర్థి చిట్రా జానకమ్మ



అనంతపురం, అక్టోబర్ 28

అనంత సూర్య :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా బుధవారం స్థానిక 46వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుబ చిట్రా జానకమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రతి ఇంటికీ వెళ్లి సైకిల్, కమలం గుర్తులకు ఓటేసి తనతోపాటు మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే.. డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి డివిజన్ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. అనంతపురం నగరాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కావున ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని వేడుకున్నారు. ప్రచారంలో నాయకులు కురుబ రాజా, హేమంత్, మంజునాథ్, సుమతి, సుజాతతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

13వ డివిజన్‌లో 'సైకిల్'పై దూసుకెళ్తున్న విజయ్

ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అంబికా



అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య :

నగరంలోని 13వ వార్డు పరిధిలో బ్రాహ్మణ వీధి, తిలక్ రోడ్, గాంధీ బజార్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి బీజేపీ మేయర్ అభ్యర్థి అజయ్ బాబు యాదవ్, 13వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కుర్లపల్లి విజయ్ కుమార్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. డివిజన్ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీ తెలిపారు. అనంతపురం నగరంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు శబరి, విశ్వబ్రాహ్మణ డైరెక్టర్ రంగాచారి, మాజీ కార్పొరేటర్ మల్లికార్జున, వ్యాపారవేత్త బాలసుబ్రహ్మణ్యం, కరీముల్లా, అస్లాం బాషా, రాజాచారి, పిన్ని నాగరత్నం, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో హోరెత్తిన కూటమి నాయకుల ప్రచారాలు

- 52, 58 డివిజన్లలో కూటమి నాయకుల భారీ రోడ్ షో
- గజమాలతో ఘన స్వాగతం పలికిన వేలాది మంది ప్రజలు
- కేంద్రం నుంచి నిధులు కావాలంటే ఎన్డీఏని గెలిపించండి.. మంత్రి సత్య కుమార్
- అరాచక పాలన మరోసారి రాకూడదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- చెప్పినవి చేశాం, చెప్పనవి కూడా చేశామన్న ఎంపీ బికే పార్థ
- ఎన్డీఏ పాలన ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న.. ఎంపీ అంబికా
- కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం.. : ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి





అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య :

అనంతపురం నగరంలో కూటమి నాయకుల ప్రచారాలతో పోరెత్తింది. 52, 58 డివిజన్లలో నిర్వహించిన రోడ్డు షోకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, పెద్ద మారెప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి సంయుక్తంగా పాల్గొన్నారు. 52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దలవాయి కుమార్, 58వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి నాగరత్నమ్మ, మేయర్ అభ్యర్థి అజేష్ బాబుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ రోడ్ షోకు వేలాది సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి నేతలకు గజమాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రచారం పొడవునా ఎటు చూసినా "జై చంద్రబాబు, జై మోడీ, జై పవన్ కళ్యాణ్" అనే నినాదాలతో నగర వీధులు హోరెత్తాయి. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసిపి అరాచక పాలనలో దాడులు, దౌర్జన్యాలు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి గట్టి తీర్పు ఇచ్చి కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల వరకు అభివృద్ధి నిధులు తేవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కాబట్టి నగరంలోనూ ఎన్డీఏ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయని, వైసిపికి వేసే ఓటు పూర్తిగా వృథా అవుతుందని మంత్రి అన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌గా పని చేసిన వడ్డెర కులానికి చెందిన దలవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. ఇది బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఏ ఎన్నికలూ జరగకూడదనే దురుద్దేశం ఉందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని మండి పడ్డారు. అనంతపురంలో మేయర్ అభ్యర్థిగా అజేష్ బాబు గెలిస్తే నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును అక్కడి నుండి తొలగించి వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ తెస్తామని, అక్కడ సుందరమైన పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. నగర అభివృద్ధి కోసం అజేష్‌తో పాటు 62 మంది కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించి 100 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి ఘనవిజయం సాధించబో తోందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం నగరం అత్యంత వేగంగా ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. కేవలం రహదారులు, డ్రైనేజీలు వంటి కనీస మౌలిక వసతుల కోసమే నగరంలో రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడించారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీ మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో కూటమి గెలవడం చారిత్రాత్మక అవసరమన్నారు. కూటమి అభ్యర్థులు గెలిస్తే నగర రూపురేఖలను పూర్తిగా మారుస్తారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు అధునాతన పార్కులు నిర్మించి, డంపింగ్ యార్డ్ రహిత అనంతపురాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ.. తాము ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా, చెప్పని హామీలను సైతం నెరవేరుస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాకెట్ వేగంతో సాగుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. నగర అభివృద్ధి కోసం మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్‌తో పాటు కూటమి అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి చేపల సంగీత ప్రచారం



అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య :

నగరంలోని 48వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి చేపల సంగీత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తూ, ఇంటింటికీ చేరుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో 48వ డివిజన్ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంతో డివిజన్ పరిస్థితి దయనీయంగా మారిందని ఆరోపించారు. ప్రజల ఆదరణతో విజయం సాధించి, డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తానని పేర్కొన్నారు. అందుకు డివిజన్ ప్రజలు తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. నగరం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలకే దిక్కులేదు.. మళ్ళీ కొత్త హామీలా !

- కూటమి నేతల మాటలు నమ్మే పరిస్థితుల్లో నగర ప్రజలు లేరు
- మాజీ మేయర్ మహమ్మద్ వసీం
- 53వ డివిజన్‌లో ప్రచారం



అనంతపురం, అక్టోబర్ 28 అనంత సూర్య :

గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కూటమి నేతలు హామీలకే దిక్కులేదని మళ్ళీ కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం హామీలు ఇస్తుండటాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మాజీ మేయర్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా 53వ డివిజన్‌లో మాజీ మేయర్ మహమ్మద్ వసీం వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ రహంతుల్లాతోపాటు మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్‌లకు మద్దతుగా ప్రచారం నిర్వహించి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించారన్నారు. మరోమారు ప్రజలను వంచించేందుకు నేడు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నా.. కూటమి నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో ఓటమి భయం వారిలో మొదలైందన్నారు. దీంతో ఈ ఎన్నికలకు బీజేపీ నేతలు రాష్ట్ర, జాతీయ నేతలను ప్రచారానికి పిలిపిస్తున్నారన్నారు. బీజేపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా నగర ప్రజలు వారిని విశ్వసించరని, వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌తోపాటు అన్ని స్థానాలలో వైసీపీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, అరవింద్ రమేష్, సూరి, చంద్ర, సద్దాం, వరలక్ష్మి పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405